

అభివృద్ధి పనుల పరిశీలన

సింహాచలం, కొత్తవలస స్టేషన్‌లలో గురువారం వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ పర్యటించారు. 8లో



ఆ కాలేజీలకు షాక్

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏడు కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 8లో



పలు రైళ్ల గమ్యం కుదింపు

కేకే లైన్‌లో పలు రైళ్ల గమ్యం కుదించినట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు. 8లో

న్యూస్‌రీల్

15 నుంచి సింహగిరిపై శరన్నవరాత్రి ఉత్సవాలు



సింహాచలం: సింహగిరిపై ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి తెలిపారు. ఉత్సవాల సమయంలో స్వామి సన్నిధిలో ప్రతీ రోజూ రామాయణ పారాయణ విన్నపం, చతుర్భుజ తాయారు, సువరణ అమ్మవార్లకు బేడా తిరువీధి ఉంటుందన్నారు. 19 నుంచి 23వ తేదీ వరకు సింహవల్లీ తాయారు సన్నిధిలో వీరలక్ష్మీ ఆరాధన, త్రిరాత్రి వ్రతం(మూలపూజలు), ఆయుధ పూజలు జరుగుతాయన్నారు. 24న విజయదశమిని పురస్కరించుకుని సాయంత్రం కొండదిగువ ఉద్యానవనం(పూలతోటలో) జమ్మివేట ఉత్సవం, శమీపూజ నిర్వహిస్తామన్నారు. విజయదశమి రోజు సాయంత్రం సింహగిరిపై స్వామివారి దర్శనాలు 6 గంటల వరకు మాత్రమే లభిస్తాయని తెలిపారు.

- ఈనెల 28న చంద్రగ్రహణం కారణంగా శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనాలు ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే లభిస్తాయని ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించండి : మేయర్



కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

డాబాగార్డెన్స్: కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తూ.. జీవీఎంసీ ఉన్నతికి కృషి చేయాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సూచించారు. ఇటీవల కొందరు ఉద్యోగులు మరణించగా.. వారి కుటుంబ సభ్యులకు గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన చాంబర్‌లో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీలో పనిచేస్తూ.. వివిధ ఆరోగ్య సమస్యలతో అకాల మరణం పొందిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఇద్దరు వర్క్స్ ఇన్‌స్పెక్టర్లు, ఒక మజ్దూరు, ముగ్గురు పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశామన్నారు. అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మానవహక్కుల అవగాహన సదస్సు రేపు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్యాంప్రసాద్

డాబాగార్డెన్స్: మానవ హక్కుల అవగాహన సదస్సు విశాఖలో ఈ నెల 14న నిర్వహించనున్నట్టు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం సంస్థ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలియజేయడంతో పాటు బాధితులకు తగిన న్యాయం చేసేందుకు గాను డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా సదస్సు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణతో పాటు ఇతర అంశాలపై కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్టు చెప్పారు. సదస్సుకు వివిధ ప్రాంతాల నుంచి రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు, న్యాయవాదులు, వైద్యులు పాల్గొంటున్నట్టు తెలిపారు. సమావేశంలో వీఎస్ఎన్ మూర్తి, ఎస్వీ రమణ, గుండు అప్పలరాజు పాల్గొన్నారు.

లడ్డూ విక్రయాల నిలిపివేత

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల రెండో శనివారం శ్రీవారి లడ్డూ విక్రయాలు నిలిపివేస్తున్నట్లు ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో లడ్డూల సరఫరా లేనందున విక్రయాలు నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

నేడు కృష్ణా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మద్దిలపాలెం : డాక్టర్.వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు ఈనెల 13వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రవేశం కావాలనుకునేవారు నేరుగా సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

● కొత్తింటి కలకళ

ఆనందమానందమాయె..



- పేదలకు సీఎం జగన్ ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నారు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- లొడగలవానిపాలెంలో వైఎస్సార్ జగనన్న కాలనీ ప్రారంభం



గృహప్రవేశం చేస్తున్న రామలక్ష్మి కుటుంబ సభ్యులు



కాలనీ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, జేసీ విశ్వనాథన్



లొడగలవానిపాలెంలో జగనన్న కాలనీ వద్ద సందడి (ఇన్‌సెట్) చూడముచ్చటగా కాలనీ స్వాగత ద్వారం

ఆనందపురం: రాష్ట్రంలో బడుగుల వసతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నారని.. దీంతో చాలా మంది సొంతింటి కల సాకారమైందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం–లొడగలవానిపాలెం వద్ద నిర్మించిన వైఎస్సార్ జగనన్న కాలనీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ గతంలో పేదలకు కాలనీ ఇల్లు మంజూరు ప్రహసనంగా ఉండేదన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ వందలాది ఇళ్లను మంజూరు చేయడంతో.. నేడు ప్రతి ప్రాంతంలోనూ కొత్తగా ఏర్పడిన ఊళ్లు కనిపిస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అందరినీ సమభావనతో చూస్తున్న అభినవ అంబేడ్కర్.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 25 లక్షల ఇళ్లు కట్టిస్తే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 35 లక్షల ఇళ్లు కట్టించి చరిత్ర సృష్టించారన్నారు. చంద్రబాబు పాలనలో వారి వర్గాన్నే పెంచి పోషించారని.. అతనికి పవన్ కల్యాణ్ వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుంటేనే సమాజంలో న్యాయం, ధర్మం ఉంటాయన్నారు. జీవితంలో సొంత ఇల్లు అనేది ఒక కల అని.. భీమిలి నియోజవర్గ పరిధిలో 38 వేల మందికి ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. మండలంలోని తంగుడుబిల్లిలో ఒకే దగ్గర 15 వేల ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ ఒక్కొక్క మహిళకు సుమారు రూ.15 లక్షల విలువైన ఆస్తిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కానుకగా అందజేస్తున్నారని చెప్పారు. జిల్లాలో 1.80 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని.. ఒకే దగ్గర వేలాదిగా ఇళ్లు నిర్మిస్తుండడంతో అవి గ్రామాలుగా మారి ప్రాజెక్టులు కూడా వస్తాయన్నారు. కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జేసీ గృహ ప్రవేశ శిలాఫలకాన్ని ఆవిష్కరించి.. లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. కాలనీలో మొక్కలు నాటారు. గృహ నిర్మాణ శాఖ ఈఈ జి.సత్యనారాయణ, పీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడపా లవరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఆనందపురం, లొడగలవానిపాలెం సర్పంచ్‌లు చందక లక్ష్మి, లొడగల రాజేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మెన్ యలమంచిలి సూర్యనారాయణ, కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, బంటుబిల్లి మణిశంకర నాయుడు, పాండ్రంకి అప్పారావు, బోని అప్పలనాయుడు, చందక సూరిబాబు, షిణగం రామారావు, రౌతు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరింది



గీత కార్మిక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాం. సీజన్‌లో నా భర్త కల్లు గీసి విక్రయించి.. వచ్చిన ఆదాయంతో ఏడాదంతా కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పరాయి పంచన తలదాచుకునేవాళ్లం. చాలా ఇబ్బందులు పడ్డాం. గతంలో ఇల్లు కావాలని చాలా సార్లు దరఖాస్తు చేసినా.. మంజూరు కాలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కాలనీ స్థలం, ఇల్లు మంజూరైంది. ఇప్పుడు సొంత ఇల్లు సమకూరింది. అద్దె బాధ తప్పింది. హాయిగా జీవించగలుగుతున్నాం. ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం.

– కుప్పు కొండమ్మ, లబ్ధిదారు, ఆనందపురం

లక్షల ఆస్తినిచ్చారు



కాయగూరల వ్యాపారం చేసుకుని పొట్ట నింపుకుంటున్న మాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్షలాది రూపాయల ఆస్తినిచ్చారు. మాకు ఇద్దరు ఆడ పిల్లలు. చాలీచాలని ఆదాయం. సొంత ఇల్లు లేకపోవడంతో అద్దెలు కట్టుకుంటూ ఇబ్బందులు పడ్డాం. సొంతంగా ఇల్లు నిర్మించుకునే స్థోమత లేదు. తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితుల్లో జగనన్న దేవుడి రూపంలో సుమారు రూ.20 లక్షలు విలువ చేసే స్థలం, ఇల్లు ఇచ్చి ఆదుకున్నారు. మాకు ఆస్తి ఉందని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం. మళ్లీ జగనన్నే సీఎం కావాలి.

– బంటుబిల్లి రామలక్ష్మి, ఆనందపురం

174 ఇళ్లలో గృహప్రవేశం

పరవాడ: పరవాడ మండలంలో 8 జగనన్న లేఅవుట్లలో 871 ఇళ్లు మంజూరు కాగా..వాటిలో 360 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో పరవాడ–1 లేఅవుట్ పరిధిలోని వెన్నెలపాలెంలో 174 ఇళ్లను ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్, హౌసింగ్ పీడీ రమామణి గురువారం ప్రారంభించారు. వెన్నెలపాలెం లేఅవుట్‌లోని లబ్ధిదారులకు రూ.3.60 కోట్లు పంపిణీ చేశారు. కల్వర్ట్, డ్రెయిన్‌ల కోసం రూ.25 లక్షలు, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు, స్వాగత తోరణానికి రూ.6.05 కోట్లు ఖర్చు చేశారు. అంతేకాకుండా 290 లబ్ధిదారులకు రూ.55 లక్షల రుణాలు మంజూరు చేశారు.



వెన్నెలపాలెంలో జగనన్న కాలనీ శిలాఫలకం ప్రారంభించిన ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అదీప్‌రాజ్, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీ కల్యాణి తదితరులు

సొంతింటి కల నెరవేరింది



నా భర్త ఎన్టీపీసీలో కాంట్రాక్ట్ వర్కర్. ఆ ఆదాయంతో కుటుంబం గడవడమే గగనం. అలాంటి మాకు సీఎం జగన్ దయతో సొంతింటి కల నెరవేరింది. ఓ ఆసరా లభించింది. ఎంత ఆనందంగా ఉందో.. చెప్పేందుకు మాటలు రావట్లేదు.. సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం అని చెప్పడం తప్ప. ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదంగా ఉంది.

– కుటుంబ సభ్యులతో మేడిశెట్టి లక్ష్మి

గుర్తుపెట్టుకుంటాం



ఓ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టులో చిన్న ఉద్యోగంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. సొంతిల్లు అనే ఆలోచన కలలో కూడా అనుకోలేని బతుకులు. అలాంటి మమ్మల్ని సొంతింటికి యజమానుల్ని చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడిపోయాం. స్థలంతోపాటు, ఇల్లు కట్టుకునేందుకు రుణం కూడా ఇచ్చారు. మా కుటుంబం తరతరాలూ గుర్తుపెట్టుకుంది.

– రొంగలి ఆదిలక్ష్మి

గంటా.. విశాఖ నీకు వద్దా..

- పరిపాలన రాజధానిగా విశాఖకు వ్యతిరేకమని మేనిఫెస్టోలో పెట్టగలరా?
- తనపై పోటీకి సిద్ధం కావాలని నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు సవాల్



సీతమ్మధార: పరిపాలన రాజధానిగా విశాఖకు వ్యతిరేకమని టీడీపీ మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు వెళ్లగలరా అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు సవాల్ విసిరారు. విశాఖను ఎవరూ పరిపాలన రాజధానిగా కోరుకోవడం లేదని గంటా చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఇదే విషయాన్ని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి.. ఉత్తర నియోజకవర్గంలో తనపై చంద్రబాబు గానీ, లోకేష్ గానీ, గంటా గానీ పోటీకి సిద్ధం కావాలని చాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని, రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విశాఖలో సదస్సుల పేరుతో హడావుడి చేయడం తప్పితే.. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పేరుతో నిర్వహించిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు గుర్తు చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయాలని సీఎం జగన్ మూడు రాజధానుల నినాదంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక అబండాలు వేయడం సరి కాదని గంటాకు హితవు పలికారు.

బీచ్ ఐటీ డెస్టినేషన్‌ను ప్రమోట్ చేస్తున్నాం

మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి



ఇన్ఫోసిస్ కార్యాలయం



మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి, కలెక్టర్ మల్లికార్జున, ఇన్ఫోసిస్ అధికారులు

సాక్షి, విశాఖపట్నం: ఐటీ అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ విశాఖలో ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఈ నెల 16న సీఎం వైఎస్ జగన్ ప్రారంభించనున్న ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి అమర్‌నాథ్, సందర్శించారు. సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ డా.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ డా.సాయికాంత్‌వర్మ, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ ఐటీ సెజ్ హిల్ నం.2లో 16న ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని సీఎం జగన్ ప్రారంభించి కంపెనీ ఉద్యోగులతో మాట్లాడతారని చెప్పారు. విశాఖలో ఐటీ సంస్థల్ని ఆకర్షించేందుకు బీచ్ ఐటీ డెస్టినేషన్‌ని ప్రమోట్ చేస్తున్నామన్నారు. 1,000 మందితో ప్రారంభించి 3,000 మంది వరకు ఉద్యోగుల సంఖ్యని పెంచేదిశగా ఇన్ఫోసిస్ సంస్థ పయనించాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వ తరపున కావాల్సిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ రాకతో.. మిగిలిన పెద్ద సంస్థలన్నీ విశాఖలో తమ శాఖల్ని విస్తరింపజేసే ఆలోచనలో ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని, దానికి దీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని సీఎం వైఎస్ జగన్ భావిస్తున్నారని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీలలో విశాఖకు చెందిన నాలుగు నుంచి ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారిని విశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఇన్ఫోసిస్ యాజమాన్యం భావిస్తోందన్నారు. హిల్ నెం.2లో జరుగుతోన్న హెలిప్యాడ్ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.

విశాఖను రాజధానిగా కోరుకోవడం లేదు

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎంవీపీకాలనీ: విశాఖను రాజధానిగా రాష్ట్ర ప్రజలు కోరుకోవడంలేదని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీకాలనీలోని తన నివాసంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 99 శాతం మంది ప్రజలు విశాఖలో రాజధాని వద్దంటున్నారని.. మరో 100 రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సీఎం జగన్ విశాఖ రాజధాని పాట పడుతున్నారన్నారు. అమరావతిలో రాజధానిని సమర్థించిన జగన్ ఇప్పుడు విశాఖను రాజధాని అని ఎలా అంటారని ప్రశ్నించారు. రుషికొండ నిర్మాణాలు సీఎం క్యాంపు కార్యాలయం కోసమని ఒకసారి, కాదని మరోసారి డొంక తిరుగుడు వ్యవహారంగా ప్రభుత్వం తీరు కొనసాగిందన్నారు. వైఎస్సార్ సీపీకి దమ్ముంటే 3 రాజధానుల హామీని మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. టీడీపీ, జనసేన, సీపీఐలు వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళతాయన్నారు. బీజేపీ ఎంత వరకు కలిసి వస్తుందో అనేది కాలమే నిర్ణయిస్తుందన్నారు. స్కిల్ స్కామ్‌లో ప్రభుత్వం పసలేని వాదనలు వినిపిస్తుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ సుబ్బారావు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేసేందుకే పవన్ ప్రయాణం

కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి



మాట్లాడుతున్న అడపా శేషగిరి

ఎంవీపీకాలనీ: టీడీపీ అధినేత చంద్రబాబును సీఎంను చేయడమే లక్ష్యంగా పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని రాష్ట్ర కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి ఆరోపించారు. ఎంవీపీకాలనీలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ తర్వాత కాపులకు అంతటి ప్రాధాన్యం కల్పించింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో కాపులకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ఎక్కువగా అందుతున్నాయన్నారు. కుల రాజకీయాలను పెంచి పోషించే చంద్రబాబు కుట్రలు అన్నీ ఇన్నీ కావని, కాపు నాయకత్వాన్ని కాలరాసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. వంగవీటి రంగ దారుణ హత్యే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఆయన హత్యతో పాటు ఎన్నో చోట్ల కాపులను చంద్రబాబు అణగదొక్కారని మండిపడ్డారు. ఇప్పుడు పవన్ కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని రాజకీయ కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాపుల ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న చోట పవన్‌కల్యాణ్ యాత్రలు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కాపు నాయకులు, ఓటర్లు ఈ కుట్ర రాజకీయాలను నిశితంగా గమనించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో కాపుల సంక్షేమంపై 15 రోజుల పాటు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

14, 15 తేదీల్లో 19 కేంద్రాల్లో పరీక్ష

దొండపర్తి: ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీల్లో నగరంలో జరగనున్న సబ్ ఇన్‌స్పెక్టర్(సివిల్), రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఏపీఎస్‌పీ) అభ్యర్థుల మెయిన్స్ రాత పరీక్షలకు విశాఖ రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో 19 పరీక్ష కేంద్రాల్లో ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పేపర్–1, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 వరకు పేపర్–2 పరీక్ష జరగనుంది. ఈ పరీక్షకు పురుషులు 9,913 మంది, మహిళలు 1,452 మంది మొత్తంగా 11,365 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

అభ్యర్థులకు నిబంధనలు

- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ఒక గంట ముందుగా హాజరుకావాలి.
- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఫొటో గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుంది.
- పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ప్రదేశాన్ని ముందుగానే గూగుల్ సెర్చ్ చేసుకొని లేదా ముందుగానే సందర్శించి పూర్తిగా అవగాహన చేసుకొని సకాలంలో చేరుకోవాలి.
- అభ్యర్థులు బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.
- నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.
- పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు(సెల్‌ఫోన్, స్మార్ట్‌వాచ్‌లు, బ్యాగ్‌లు, బ్లూటూత్ వంటివి) అనుమతి ఉండదు.
- అభ్యర్థులు వారి వెంట తెచ్చుకొనే విలువైన సామగ్రిని వారే భద్రపరచుకోవాలి.
- పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఎటువంటి లౌడ్ స్పీకర్స్, మైకులు అనుమతించరు.
- కేంద్రం వద్ద జెరాక్స్ షాపులు, ఫొటో స్టూడియోలు పరీక్ష సమయంలో మూసివేయాలి.
- కేంద్రం వద్ద 144 సీఆర్‌పీసీ అమలులో ఉంటుంది. దీంతో ప్రజలు గుంపులుగా ఉండకూడదు.
- బందోబస్తు నిర్వర్తించే సమయంలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.
- ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ సూచించారు.
- అటువంటి వారి గురించి తెలిస్తే డయల్ 112కు గాని, దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో గాని సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.
- ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని స్పష్టం చేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నేడూ కొనసాగింపు

అల్లిపురం: న్యాయవాదుల సంక్షేమ నిధి పేరిట ప్రతీ పిటిషన్‌పై రూ.20 స్టాంపు రూపంలో చెల్లించాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ విశాఖపట్నం న్యాయవాదుల సంఘ సభ్యులు గురువారం విధులను బహిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయస్థానాలతో పాటు వినియోగదారుల ఫోరాలు, సీబీఐ న్యాయస్థానం, ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌తో సహా అన్ని న్యాయస్థానాల్లో ఎవ్వరూ విధులకు హాజరు కాలేదు. దీంతో కక్షిదారులు ఇబ్బందులకు గురయ్యారు. శుక్రవారం కూడా కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు తెలిపారు. కక్షిదారులు తమకు సహకరించాలని కోరారు.

కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏయూ క్యాంపస్: ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తులను www.visakhapatnam.nic.in నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత జెరాక్స్ ప్రతులను జతచేసి ఈ నెల 20వ తేదీలోగా ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో అందించాలని సూపరింటెండెంట్ సూచించారు.

ఆ కాలేజీలకు షాక్

- అనుమతులు ఒక చోట, కాలేజీల నిర్వహణ మరోచోట
- ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల తనిఖీలతో వెలుగులోకి..
- ఉమ్మడి విశాఖ జిల్లాలో 7 కాలేజీలకు షోకాజ్ నోటీసులు జారీ
- ఒక్కో కాలేజీ యాజమాన్యానికి రూ.2.5 లక్షలు చొప్పున జరిమానా
- అకాడమీల పేరుతో అనుమతులు లేకుండానే కాలేజీల నిర్వహణ

విశాఖ విద్య: ఎండాడలో కాలేజీ నిర్వహణ కోసమని అనుమతులు తీసుకున్న ఎస్‌ఆర్‌ఐ యాజమాన్యం, అక్కడ కాకుండా బోయపాలెంకు దర్జాగా తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ కాలేజీ నడిపిస్తున్నారు. తనిఖీలకు వెళ్లిన ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు ఈ తతంగాన్ని చూసి అవాక్కయ్యారు. ఒక చోట అనుమతులు తీసుకొని, మరో చోట కాలేజీ నిర్వహించటంపై తీవ్రంగా పరిగణిస్తూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. కాలేజీ యాజమాన్యానికి రూ.2.50 లక్షలు జరిమానా విధించారు.

- ఇంటర్మీడియెట్ బోర్డు వద్ద ఉన్న అనుమతుల మేరకు నవోదయ జూనియర్ కాలేజీ పెందుర్తిలో నిర్వహించాలి. కానీ కాలేజీ మరో చోటకు షిఫ్ట్ చేశారు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు, సదరు యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసి, రూ.2.50 లక్షలు జరిమానా విధించారు. తదుపరి చర్యలకు రెండోసారి కూడా నోటీసులు జారీ చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పలు ప్రైవేటు యాజమాన్యాల విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేసేలా ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఏడు జూనియర్ కాలేజీలను గుర్తించి, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతే కాకుండా ఒక్కో కాలేజీ యాజమాన్యానికి రూ. 2.50 లక్షలు చొప్పున జరిమానా విధించారు. తనిఖీల ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటంతో, ఇలాంటి కాలేజీలు ఇంకెన్ని బయటపడతాయోనని విద్యాశాఖ వర్గాలు, కాలేజీ యాజమాన్యాల్లో సర్వత్రా చర్చసాగుతోంది.

అకాడమీల పేరుతో ఫీజుల దోపిడీ

ఉమ్మడి విశాఖ జిల్లాలో 360 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో 21 కాలేజీల్లో అడ్మిషన్లు చేపట్టడం లేదు. మిగతా కాలేజీలో ఏటా ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరం కలిపి 1.10 లక్షల మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో 246 కాలేజీలు ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోనే ఉన్నాయి. రెసిడెన్షియల్ కాలేజీలు నిర్వహిస్తుండటంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సైతం విద్యార్థులు విశాఖ నగరంలోని కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. విద్యార్థుల డిమాండ్‌తో కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు కొత్త ఎత్తుగడలు వేస్తున్నాయి. వివిధ ఎంట్రన్స్ పరీక్షల శిక్షణ పేరుతో ఎటువంటి అనుమతుల్లేకుండానే అకాడమి, కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి, లక్షలాది రూపాయలను ఫీజుగా వసూలు చేస్తున్నారు. ఇలాంటి వాటిపై ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు దృష్టి సారించి, తనిఖీలు ముమ్మరం చేశారు.

ఆ విద్యార్థులకు అడ్మిషన్లు ఎక్కడ

గురుద్వారా వద్ద నీట్, ఐఐటీ, జేఈఈ, క్లాట్, సీఏ పేరుతో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో 2 వందల మందికి పైగానే విద్యార్థులు ఉన్నారు. వీరిని నగరంలోని వేర్వేరు కాలేజీల్లో అడ్మిషన్లు ఇచ్చి, ఇక్కడనే రోజంతా తరగతులు నిర్వహిస్తుండటం గమనార్హం. రెగ్యులర్‌గా కాలేజీలకు వెళ్లి, 75 శాతం మేర హాజరు ఉన్న వారికే అమ్మ ఒడి పథకానికి అర్హులు. అలాంటప్పుడు, కోచింగ్ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు అడ్మిషన్లు ఎక్కడ ఇస్తున్నారనేది అధికారుల పరిశీలనలో తేలాల్సి ఉంది. అదే విధంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే కాలేజీల ప్రాంగణాల్లోనే వసతి గృహాలు నిర్వహిస్తున్నారు.



ఓ ప్రైవేటు కాలేజీలోని ల్యాబ్‌లను పరిశీలిస్తున్న ఆర్‌ఐవో సత్యనారాయణ

కఠినంగానే వ్యవహరిస్తాం

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే ప్రైవేటు కాలేజీలపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏడు కాలేజీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమే. బోర్డు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అకాడమీలపై కూడా దృష్టి సారించాం. అనుమతులు లేని వాటిని మూసివేస్తాం.

–రాయల సత్యనారాయణ, ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, విశాఖపట్నం

'రేషన్ సరకుల పంపిణీలో అలసత్వం వద్దు'



పద్మనాభం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు

పద్మనాభం: ఎండీఎం వాహనాల ద్వారా సకాలంలో లబ్ధిదారులకు రేషన్ సరకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు నిర్వాహకులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరిగినా.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాషరావు, ఇతర శాఖల అధికారులతో కలిసి గురువారం ఆయన రేవిడి, రెడ్డిపల్లి రేషన్ డిపోలను తనిఖీ చేశారు. సరకుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. రేవిడి రేషన్ డిపోలో స్టాక్ సరిపడ లేకపోవడం, రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో ఆయన మాట్లాడి.. సరకుల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పద్మనాభం అంగన్వాడీ కేంద్రం, పద్మనాభం ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి.. తగిన సూచనలిచ్చారు. సీడీపీవో శ్రీలత, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ రామ్, ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రావణ్, ఎండీఎం జిల్లా కో–ఆర్డినేటర్ జె.ఎస్ శాస్త్రి, ఎంఈవో పి.రమణ, బాబూలాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ గురువారం సింహాచలం, కొత్తవలస స్టేషన్లలో పర్యటించారు. స్టేషన్ రీ డెవలప్‌మెంట్‌లో భాగంగా కొత్తవలస స్టేషన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం సింహాచలం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలు, వసతులపై ఆరా తీశారు. డివిజన్ పరిధిలో అమృత్ భారత్ స్కీంలో ఎంపికైన 16 స్టేషన్లలో సింహాచలం రైల్వేస్టేషన్ కూడా ఉంది. పర్యటనలో డీఆర్‌ఎంతో పాటు ఏడీఆర్‌ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ (కో ఆర్డినేషన్) ఏకే మహరాణా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి. సునీల్‌కుమార్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఎంఎస్‌ఎన్ మూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ANDHRA KESARI UNIVERSITY :: ONGOLE
TENDER NOTIFICATION
Advt. No. AKU/Examination Stationary supply/2023-2024 Date: 12.10.2023
Sealed Tenders are invited for Printing and supply of Answer Booklets, OMR sheets and Bundle slips under Bar-code system for conduct of University Examinations. Complete details are given in the Tender schedule. Interested firms can approach the Controller of Examinations, AKU, Ongole - 523 001 for Tender schedule on all working days from 16-10-2023 to 30-10-2023 with a D.D. of Rs. 2,000/- in the name of Registrar Examinations AKU Ongole. Tenders will be accepted up to 3 PM on 31-10-2023. The tenders will be open on the same day at 4.00 pm.
REGISTRAR

12 అడుగుల కొండ చిలువ హల్‌చల్



కొండ చిలువను పట్టుకున్న స్నేక్ క్యాచర్ కిరణ్

పరవాడ: భర్నికం శివారు బాపడుపాలెం గ్రామంలోని ఓ ఇంట్లో బుధవారం అర్ధరాత్రి 12 అడుగుల కొండ చిలువను గుర్తించారు. అప్రమత్తమైన ఇంటి యజమాని గాజువాకలోని స్నేక్ క్యాచర్ కిరణ్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే రంగంలోకి దిగి కొండ చిలువను చాకచక్యంగా పట్టుకుని, సురక్షితంగా అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

సంతోష్ ట్రోఫీకి చిట్టివలస క్రీడాకారుడు ఎంపిక



తాటిపూడి కిరణ్‌కుమార్

తగరపువలస: మహారాష్ట్రలో జరుగుతున్న 77వ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (సంతోష్ ట్రోఫీ)కి చిట్టివలస పోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ క్రీడాకారుడు తాటిపూడి కిరణ్‌కుమార్ ఎంపికయ్యాడు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ టీమ్ తరఫున కిరణ్‌కుమార్ పాల్గొంటున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం క్లబ్ కార్యదర్శి అక్కరమాని చినబాబు, సభ్యులు జామి అప్పలకృష్ణ, పందిరి శ్రీనివాసరావు, మందిన రాంజీ, కొంత్యాన జడ్సన్ రాబర్ట్‌సన్, కంఠిమహంతి మహేష్, చిన్నారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

యువతి ఆత్మహత్యాయత్నం

సీతమ్మధార: దొండపర్తి, మండవారి వీధికి చెందిన యువతి మేడపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఫోర్తుటౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. మండవారి వీధిలో నివసిస్తున్న గంజి పూజిత(19) గురువారం రాత్రి ఫోన్‌లో మాట్లాడుతూ మేడపై నుంచి దూకింది. కాళ్లకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న సీఐ ఎస్.విజయకుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రేమ వ్యవహారంలో మనస్పర్థల కారణంగా మనస్తాపానికి గురై మేడపై నుంచి దూకినట్లు సీఐ తెలిపారు. గతంలో రెండు సార్లు యువతి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఆమె కేజీహెచ్‌లో చికిత్స పొందుతోంది.

రేపటి నుంచి ఏఐవోసీ కాన్ఫరెన్స్

పీఎంపాలెం: ఆల్ ఇండియా ఆప్తాల్మాలజికల్ సొసైటీ మిడ్ టార్మ్ కాన్ఫరెన్స్ ఆధునిక నేత్ర వైద్య విధానంలో నేత్ర వైద్యులకు, వైద్య విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఆప్తాల్మిక్ సొసైటీ డాక్టర్లు నర్మతా శర్మ, మనోజ్ మాథుర్, జీఆర్ రెడ్డి, ఉద్దరాజు మధు, ఏ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నుంచి 15 వరకు వైజాగ్ కన్వెన్షన్ హాలులో జరగనున్న సెకెండ్ ఏఐవోసీ మిడ్ టార్మ్ కాన్ఫరెన్స్ సందర్భంగా వారు గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 18 వందల మంది నేత్ర వైద్యనిపుణులు హాజరవుతారన్నారు. ఆధునిక నేత్ర వైద్యంలో అనుసరిస్తున్న సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ఎ.మల్లికార్జున హాజరవుతారన్నారు. అలాగే నేత్ర వైద్య సంబంధిత ఆధునిక యంత్రాల ఎక్స్‌పో కూడా నిర్వహించనున్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
మురళీనగర్ బ్రాంచ్
39-9-2/6, స్పెన్సర్స్ ఎదురుగా, తేజ్వినీనగర్ మురళీనగర్, విశాఖపట్నం-530027.

స్వాధీనత ప్రకటన
అపెండెక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3 వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత(లు): **శ్రీ సంబారు లావణ్య & శ్రీ సంబారు శ్రీనివాసరావు** గార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 37,95,313.70 (అక్షరాల ముప్పై ఏడు లక్షల తొంబై ఐదు వేల మూడు వందల పదమూడు రూపాయలు మరియు డెబ్బై పైసలు)** + తేది 30.03.2021 నుండి వర్తించని వడ్డీ కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది. 26.07.2023న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీత(లు) బకాయిసొమ్ము చెల్లింపులలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), 2002 చట్టములోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4)కు అనుబంధమైన రూల్స్ (8) ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **తేది. 11.10.2023 న స్వాధీనపరుచుకున్నారని తెలియజేయడమైనది.**

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురళీనగర్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము **రూ.38,13,476.70 + ఇన్‌ఛార్జ్‌డ్ వడ్డీ రూ. 9,56,980.90** మరియు వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు:
విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెదగంట్యాడ ఎస్‌ఆర్‌ఓ, పెదగంట్యాడ గ్రామము & మండలము, సర్వే నెం.64/1బి, ఎలక్ట్రిసిటీ సర్వీసు కనెక్షన్ నెం.24972, అసెస్‌మెంట్ నెం.5201001088135179, డాక్యుమెంట్ నెం: 117/2016, డోర్ నెం.14-3-5/4/1 (14-32-5) గల 163 చ॥గ॥లు లేదా 136.289 చ॥మీ॥ల స్థలంతో అందులోని గ్రౌండ్‌ఫ్లోర్ మరియు 1వ అంతస్తు ప్రతి అంతస్తుకు 520 చ॥అ॥లు (సేల్‌డీడ్ ప్రకారం), గ్రౌండ్‌ఫ్లోర్ మరియు 1వ అంతస్తు ప్రతి అంతస్తుకు 1190 చ॥అ॥లు (అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం), గ్రౌండ్‌ఫ్లోర్ మరియు 1వ అంతస్తు ప్రతి అంతస్తుకు 1535 చ॥అ॥లు (భౌతిక పరిశీలన ప్రకారం) గల రెసిడెన్షియల్/కమర్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పి జె వేణి యొక్క ఇల్లు, పడమర: పిఆర్‌ఎస్ నారాయణ యొక్క ఇల్లు, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది : 11-10-2023, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

విశాఖ విద్య: మద్దిపాలెం ఏరియా పీతవానిపాలెంలోని ఓ ఇంట్లో నిల్వ చేసిన 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గురువారం రాత్రి సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు అధికారులు పీతవానిపాలెంలోని ఓ ఇంట్లో సోదాలు చేశారు. బ్యాగుల్లో నిల్వ చేసిన 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించి, వాటిని సీజ్ చేశారు. ఇంటి యజమానిపై 6–ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

మోడల్ స్కూల్స్‌లో పీజీటీ పోస్టులకు కౌన్సెలింగ్ నేడు



దరఖాస్తులు పరిశీస్తున్న ఆర్‌జేడీ జ్యోతి కుమారి

మధురవాడ: విద్యాశాఖ విశాఖ జోన్–1 ఆర్‌జేడీ ఆఫీస్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూళ్లలో పీజీటీ పోస్టులకు 83 దరఖాస్తులు అందాయని ఆర్‌జేడీ జ్యోతి కుమారి తెలిపారు. 49 పోస్టులకు గాను గురువారం దరఖాస్తులను స్వీకరించినట్లు తెలియజేశారు. దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని తెలిపారు. ఇంగ్లిష్ –7, మ్యాథ్స్–7, కెమిస్ట్రీ–5, ఎకనామిక్స్–8, బోటనీ–4, ఫిజిక్స్–4, సివిక్స్–7, కామర్స్–4, జువాలజీ–3 చొప్పున ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లుగా పదోన్నతి కల్పించనున్నట్లు జ్యోతికుమారి చెప్పారు. కార్యక్రమంలో ఏడీ శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ఐఏసీసీ ఉపాధ్యక్షురాలిగా శ్రీదేవి



కొమ్మాది: ఇండో అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఏసీసీ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చాప్టర్ ఉపాధ్యక్షురాలిగా గీతం డీమ్డ్ యూనివర్సిటీ వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ దేవిరెడ్డి శ్రీదేవి ఎంపికయ్యారు. దాదాపు 55 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఐఏసీసీలో ఒక మహిళ ఉపాధ్యక్ష పదవికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ఇన్నోవేషన్ ఫెలోగా కూడా ఎంపికైన శ్రీదేవి యువతను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో, స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. ఈమె ఎంపికపై గీతం వీసీ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం అభినందనలు తెలిపారు.

यूनियन बैंक Union Bank of India
పట్టాభిపురం(04251) బ్రాంచ్, డి.నెం.3-29-60ఎ, 2వ వీధి, కృష్ణానగర్, గుంటూరు
ఇ-మెయిల్ : ubin0804258@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం(04251) బ్రాంచ్, గుంటూరు జిల్లా వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద 1) ఋణగ్రహీత & తనఖాదారు : మెసర్స్ పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్, డోర్ నెం.1-71, పొందుగుల గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా-522414. **2. సహఋణదారు/హామీదారు(లు) : 2(ఎ). శ్రీ యరపతినేని మహేష్‌బాబు, తండ్రి: వై.శ్రీనివాసరావు,** డి.నెం.7-323, విజయశ్రీ హోటల్ వెనుక, మెయిన్‌రోడ్, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా-522413. **2(బి). శ్రీ యరపతినేని వెంకటేశ్వర్లు, తండ్రి: లక్ష్మయ్య,** డి.నెం.3-67, పాత పోస్ట్ ఆఫీస్, మంచికల్లు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా-522421. **2(సి). శ్రీ గెద్దం విజయ సారథి, తండ్రి: యెల్లమంద,** డి.నెం.10-1-3, 1వ వీధి, సాంబశివ పేట, నాజ్ సెంటర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522001. **2(డి). శ్రీ యలవర్తి రాకేష్ కిరణ్, తండ్రి: ధన్వంతరావు,** డి.నెం.3-28-18/79, నాగార్జున వీధి, 7వ వీధి, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, గుంటూరు జిల్లా-522006. **2(ఇ). శ్రీ తేళ్ళ హరిబాబు, తండ్రి: సూర్యనారాయణ,** ఫ్లాట్ నెం.203, పట్నాయక్ టవర్స్, 4/1, విద్యా నగర్, గుంటూరు గుంటూరు జిల్లా-522007. **2(ఎఫ్). శ్రీమతి యరపతినేని నాగమణి, భర్త: శ్రీనివాసరావు,** డి.నెం. 7-323, విజయశ్రీ హోటల్ వెనుక, మెయిన్‌రోడ్, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా-522413. **2(జి). శ్రీ దాసరి ప్రదీప్, తండ్రి: సత్యవరప్రసాద్,** డి.నెం.67-1-11/1, వీర్ కమల్ థియేటర్ దగ్గర, అశోక్ నగర్, వార్డు నెం.40, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. **2(హెచ్). శ్రీ చిరుమామిళ్ళ సత్యనారాయణ, తండ్రి: వెంకట రామయ్య,** డి.నెం. 3-78, 1-3, 1-184, బస్టాండ్ ఏరియా, మంచికల్లు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా-522421. **2(ఐ). శ్రీమతి యరపతినేని గాయత్రి, భర్త: మహేష్‌బాబు,** డి.నెం. 7-323, విజయశ్రీ హోటల్ వెనుక, మెయిన్‌రోడ్, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా-522413. **2(జె). శ్రీమతి యరపతినేని కార్తీక, భర్త: రమేష్‌బాబు,** ఫ్లాట్ నెం.303, ఈస్ట్ బ్లాక్, రెడ్ క్రీక్ అపార్ట్‌మెంట్స్, ఆర్.కె.మిషన్ రోడ్, హార్బర్ పోర్టు ఎదురుగా, పాండురంగపురం, విశాఖపట్నం-530013. **2(కె). శ్రీమతి యరపతినేని సరస్వతి, భర్త: యరపతినేని వెంకటేశ్వర్లు,** డి.నెం.3-67, పాత పోస్ట్ ఆఫీస్, మంచికల్లు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా-522421.

అయ్యా / అమ్మా,
విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ చిరునామాదారు మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్), పట్టాభిపురం శాఖ నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను 28-09-2023 న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది.29-09-2023 నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.20,47,49,463.22/- (అక్షరాల ఇరవైకోట్ల నలభైఏడు లక్షల నలభైతొమ్మిది వేల నాలుగువందల అరవైమూడు రూపాయల ఇరవైరెండు పైసలు మాత్రము). బ్యాంకు వారు అనేకసార్లు విన్నపములు చేసినప్పటికీ, మీలో నెం.1వ వారు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	తే. 28-09-2023 అనగా ఎన్‌పిఎ నాటికి బకాయిసొమ్ము	31-08-2023 నుండి 29-09-2023 వరకు వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సాధారణ)	బకాయి మొత్తం
టర్మ్‌లోన్	రూ.15,35,76,386.81	రూ.50,12,740/-	రూ.48,672/-	రూ.15,86,37,798.81
GCLE- 1*	రూ.4,58,29,494.41	రూ.2,82,170/-	0	రూ.4,61,11,664.41
బకాయి మొత్తం			రూ.20,47,49,463.22	
శ్రీ జి.విజయ సారథి మరియు శ్రీ వై.రాకేష్ కుమార్ GCLE-1* లోను సదుపాయమునకు హామీదారులుగా నిర్దేశించబడలేదు.				

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు పైన తెలిపిన తనఖాదారులు దస్తావేజులను వివిధ తేదీలలో సమర్పించి సెక్యూరిటీ వడ్డీని సృష్టించియున్నారు. తనఖాపుంచబడిన ఆస్తి యొక్క వివరములు ఈ క్రింది విధంగా.
ప్రస్తుతం పల్నాడు జిల్లా గురజాల సబ్ జిల్లా, దాచేపల్లి మండలం, పొందుగుల గ్రామం, అద్దంకి నుండి నార్కెట్‌పల్లి హైవేరోడ్డు, పొందుగుల గ్రామం వద్ద నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ హాస్పిటల్ భవనంతో కూడిన భూమి మొత్తం యు.20.02 సెంట్లు విస్తీర్ణంలోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు ఉన్నాయి. సర్వే నెంబర్లో ఉన్న భూమికి హద్దులు.
ఐటెం నెం.1: సర్వే నెంబర్లు 604 - యు.1.30సెంట్లు, 669/2- యు.1.98 సెంట్లు, 669/4ఎ-యు 0.53 సెంట్లు, 669/4బి- యు.0.07 సెంట్లు, 670- యు.1.84 సెంట్లు, 671/1బి- యు.6.39 సెంట్లు, (అనగా సర్వే నెం. 671/1బి1- యు 3.09 సెంట్లు మరియు సర్వే నెం. 671/1బి3 - యు. 3.30 సెంట్లు), 671/3- యు 0.05 సెంట్లు, 713/1ఎ - యు. 0.69 సెంట్లు, 713/3 - యు.0.45 సెంట్లు, 714- యు. 0.52 సెంట్లు, 715- యు. 1.64 సెంట్లు, 716- యు 1.09 సెంట్లు మరియు 717/3 - యు. 2.32 సెంట్లు భూమి నందుగల మెస్సర్స్ పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో యు. 18.77 సెంట్లుకు హద్దులు **తూర్పు:** అమ్మకందారు మిగిలిన భూమి **దక్షిణం:** హైదరాబాద్ నుండి గుంటూరుకు హైవే రోడ్, **పడమర:** గవర్నమెంట్ స్థలం, **ఉత్తరం:** డొంక (ఈ సరిహద్దులో యు.18.77 సెంట్లు భూమి) **ఐటెం నెం.2:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన మొత్తం యు 0.40 సెంట్లులోని సర్వే నెంబర్లు 712/1ఎ ప్రకారం యు.0.04 సెంట్లు మరియు 712/1బి - యు 0.36 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఇరిగేషన్ కెనాల్, **పడమర:** నాదెండ్ల నాగేశ్వరరావు భూమి, **ఉత్తరం:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూమి (ఈ సరిహద్దులో యు.0.40 సెంట్లు భూమి)
ఐటెం నెం.3: సర్వే నెంబరు 669/3 ప్రకారం పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన యు.0.85 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** అమ్మకందారు చెందిన స్థలం, **దక్షిణం:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూమి, **పడమర:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూమి, **ఉత్తరం:** పల్నాడు ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూమి (ఈ సరిహద్దులలో ప్రస్తుతం ఉన్న అన్ని నిర్మాణాలతో కూడిన 0.85 సెంట్లు భూమి), పరికరముల దాతలకు ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థిరాస్తుల నుండి హైపొథికేషన్ వసూలు చేయబడదు, మరియు ట్రస్ట్ యొక్క ప్రస్తుత ఆస్తుల హైపొథికేషన్.
1) కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.20,47,49,463.22/- (అక్షరాల ఇరవైకోట్ల నలభైఏడు లక్షల నలభైతొమ్మిది వేల నాలుగువందల అరవైమూడు రూపాయల ఇరవైరెండు పైసలు మాత్రము)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన సదుపాయించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
స్థలం : గుంటూరు, తేది : 29-09-2023
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్, గుంటూరు

ఏయూను సందర్శించిన హెల్త్ వర్సిటీ వీసీ



హెల్త్ వర్సిటీ వీసీ బాబ్జీని సత్కరిస్తున్న ఏయూ వీసీ ప్రసాదరెడ్డి

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ కె.బాబ్జీ గురువారం సాయంత్రం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ప్రసాదరెడ్డి ఆయనకు తెలియజేశారు. ఏయూలో మౌలిక వసతుల అభివృద్ధి, భవనాలను ఆధునికీకరించిన విధానాన్ని వివరించారు. ఏయూ తరఫున డాక్టర్ బాబ్జీని ఆచార్య ప్రసాదరెడ్డి సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డాక్టర్ కె.బాబ్జీ మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థిగా ఉన్న సమయంలో ఏయూకు వచ్చానని గుర్తు చేసుకున్నారు. తామంతా ఏయూ పూర్వవిద్యార్థులమని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. భవిష్యత్తులో ఏయూ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి, అభినందించారు.

కేకే లైన్‌లో పలు రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం: కొత్తవలస–కిరండూల్ (కేకే) లైన్‌లో పలు రైళ్ల గమ్యం కుదించినట్లు వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కేకే లైన్, మనబార్–జరాటి స్టేషన్ పరిధిలో రైల్వేట్రాక్‌పై కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో పునరుద్ధరణ పనులు మంగళవారంతో ముగియడంతో గూడ్స్ రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. కానీ ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్రయాణికుల రైళ్లకు ఇంకా అనుమతులివ్వలేదని పేర్కొన్నారు. ఈ కారణంగా ఆ మార్గంలో పలు రైళ్ల గమ్యాన్ని కుదించినట్లు తెలియజేశారు.

- భువనేశ్వర్‌లో బయల్దేరే భువనేశ్వర్–జగదల్‌పూర్ (18447) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14వ తేదీ వరకు కోరాపుట్ వరకే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్‌లో బయల్దేరవలసిన జగదల్‌పూర్–భువనేశ్వర్ (18448) ఎక్స్‌ప్రెస్ ఈ నెల13 నుంచి 15వ తేదీ వరకు కోరాపుట్ నుంచి బయల్దేరి, భువనేశ్వర్ చేరుకుంటుంది.
- విశాఖపట్నంలో బయల్దేరే విశాఖపట్నం– కిరండూల్ (18514) నైట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14వ తేదీ వరకు కోరాపుట్ వరకే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో బయల్దేరవలసిన కిరండూల్–విశాఖపట్నం(18513)ఎక్స్‌ప్రెస్ ఈ నెల13 నుంచి 15వ తేదీ వరకు కోరాపుట్ నుంచి బయల్దేరి, విశాఖపట్నం చేరుకుంటుంది.
- విశాఖపట్నంలో బయల్దేరే విశాఖపట్నం–కిరండూల్ (08551) పాసింజర్ స్పెషల్ ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు అరకు వరకే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో బయల్దేరవలసిన కిరండూల్–విశాఖపట్నం (08552) పాసింజర్ స్పెషల్‌గా ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అరకు నుంచి బయల్దేరి, విశాఖపట్నం చేరుకుంటుంది.
- హౌరాలో బయల్దేరే హౌరా–జగదల్‌పూర్ (18005) సమలేశ్వరి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14వ తేదీ వరకు టిట్లాఘడ్ వరకే నడుస్తుంది. తిరుగుప్రయాణంలో జగదల్‌పూర్‌లో బయల్దేరవలసిన జగదల్‌పూర్–హౌరా(18006) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు టిట్లాఘడ్ నుంచి బయల్దేరి, హౌరా చేరుకుంటుంది.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు జట్ల ఎంపిక నేడు

మధురవాడ: రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక శుక్రవారం మధురవాడలో జరుగుతుందని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసు, త్రినాథ్ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా తరఫున పోటీల్లో పాల్గొనే సీనియర్ మెన్ అండ్ వుమెన్ జట్లను మిథిలాపురి వుడా కాలనీ హౌజట్ స్పోర్ట్స్ ఎరీనాలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎంపిక చేస్తారన్నారు. 13 ఏళ్లు నిండి, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఐడీ కార్డు కలిగి ఉండి, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ నిర్వహించిన పోటీల్లో ఆడిన వారు అర్హులని పేర్కొన్నారు. అలాగే సర్టిఫైడ్ ఫెన్సింగ్ కోచ్ వద్ద ట్రైనింగ్ తీసుకుని ఉండాలని స్పష్టం చేశారు. దానికి సంబంధించిన సర్టిఫికెట్‌తో పాటు ఆధార్, జనన ధ్రువీకరణ కాపీ, వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్‌మెంట్‌తో హాజరు కావాలని సూచించారు. ఈ పోటీలు రాష్ట్ర పరిశీలకుల సమక్షంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కాకినాడలో ఈ నెల 14, 15 తేదీల్లో శుభం కాపు కల్యాణ మండపంలో రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ అండ్ వుమెన్ పోటీలు జరుగుతాయన్నారు.

'ఓటమి భయంతోనే అనుచిత వ్యాఖ్యలు'

సీతంపేట: ఓటమి భయంతోనే పవన్ కల్యాణ్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యక్తిగత దూషణాలు చేస్తున్నారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, పీఏసీ సభ్యుడు కోన తాతారావు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. జనసేన, టీడీపీ పొత్తు ప్రకటించిన నాటి నుంచి సీఎం జగన్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR RENT
■ 3 BHK - Fully Furnished, W/F, 1540 Sft, 1/8 Floors, Direct Car drop at Door Facility. beside Gayatri Medical College, Kommadi. Cell: 88612 28986 [V- 776859]

PLOT FOR SALE
■ దసరా బంపర్ ఆఫర్ : ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, హైవేకి 5 కి.మీ.లో VUDA / VMRDA గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్ (MLA టౌన్ షిప్) నందు Plot కొనుగోలు చేసి 15 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి రూ.1 లక్ష విలువైన కానుక. సంప్ర : 73308 11149 [V- 2867]
■ పెందుర్తి దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకొనే వీలుగా ఇండ్లను ఆనుకొని బస్ ఫెసిలిటీతో, ఉడా డవలప్‌మెంట్స్‌తో ఇంటి స్థలం చ॥గ॥ 6,500/–లకే. ఫోన్ : 73964 46819 [V- 2573]

Services

BUSINESS OFFER
■ Online Work from Home. Earn Supplemental Income. Looking for Young & Dynamic People. Training provided. Contact: 81062 82856 [B-2227]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

DOCUMENT LOST
నా పేరు కంది విక్టర్ నవీన్ కుమార్, విశాఖపట్నం SRO 311లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నంబర్: 4792/2009 గల నా యొక్క ప్రాపర్టీకి సంబంధించిన, ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్, మద్దిలపాలెం నుంచి హెచ్.బి.కాలనీ వెళ్తున్నప్పుడు జర్నీలో పడిపోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో ఈ యొక్క క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.
Ph : 96663 09309

OLD AGE HOME
■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్: 63046 41223 [V- 664]

SEPTIC TANK CLEAN
■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2197]

Wanted
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 7207776136. [M-1221769]
■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, హెల్పర్లు కావలెను. RSR, జగదాంబ థియేటర్ నుంచి జడ్జి కోర్టు రోడ్డులో, విమల్ షోరూమ్ పై, 3rd ఫ్లోర్, వైజాగ్. ఫోన్: 87904 11889, 73065 82829 [V-1226]
■ రిటైర్డ్, వి.ఆర్.ఎస్, సీనియర్ సిటిజన్స్ డిఫెన్స్ (R), హౌస్‌వైఫ్స్ (45Y), ఫ్రీలాన్సర్స్ జాబ్, బ్యాంకింగ్ రంగంలో (VSP), వారంలో ఒక రోజు హాజరు మిగతా రోజులు ఇంటివద్దనే, కనీస విద్యార్హత : 10th పాస్, ఫిక్స్‌డ్ శాలరీ PF, ESI, ఇన్సెంటివ్స్, ఇంటర్నేషనల్ టూర్స్. Cell: 8886339797, 9949720870 [S-1191170]

సర్టిఫికేట్ పోయినది
బేరి అప్పారావు S/o. నర్సింగరావు (లేటు), డోర్ నెం.58-11-93, రామాలయం వీధి, కరసా, విశాఖపట్నం-530009లో నివాసం ఉంటున్నాను. తేది. 08-10-2023న ఎన్ఏడీ కొత్తరోడ్డు నుంచి కరసాకు ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో నా కుమార్తె బేరి ప్రీతి యొక్క పదవ తరగతి మార్క్‌షీట్ పోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో ఈ ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. ఫోన్: 76598 17876

CHANGE OF NAME
I, DALA RAM CHOUDHARY, S/o Sopa Ram Chowdary, residing at D.No. 11-24-13, Azmeemabad, Gajuwaka, Visakhapatnam - 530026, AP. I have changed my name from DALA RAM CHOWDARY (Old Name) to DALA RAM CHOUDHARY (New Name) for all purposes.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221741]
■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [HA-711]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను
[illegible]
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం